# CoDE Studio inaugurated at IIT Hyderabad to boost Design-led Innovation for MSMEs and Startups

**Highlights**
- **CoDE Studio** inaugurated at IIT Hyderabad to support Design-driven Innovation, Skilling, and Entrepreneurship.
- The facility was established with support from the **Ministry of MSME** and the **Government of Telangana** under the **RAMP initiative**.
- Studio to serve **MSMEs, Startups, Entrepreneurs, Freelancers, and Students**, strengthening industry–academia collaboration.

---

**Hyderabad, January 8, 2026:** The **Centre of Design Excellence (CoDE)** at **IIT Hyderabad** inaugurated the **CoDE Studio**, a state-of-the-art Design facility aimed at strengthening Design-led Innovation for MSMEs and Startups. The studio was inaugurated by **Shri**. **Jayesh Ranjan**, IAS, Special Chief Secretary to the Government of Telangana, Sports and Youth Services & Advancement, Tourism and Culture in presence of **Prof. B.S. Murty**, Director, IIT Hyderabad; and **Dr. Prasad S. Onkar**, Principal Investigator, CoDE, Associate Professor, Department of Design, IIT Hyderabad.

The **CoDE Studio**, managed by the Centre of Design Excellence at IIT Hyderabad, will function as both the operational hub of CoDE and a **training and skill development centre**. The facility has been established with funding support from the **Ministry of MSME, Government of India** and the **Government of Telangana** under the **Raising and Accelerating MSME Performance (RAMP)** programme.

Envisioned as a comprehensive hub for Design support, the CoDE Studio will cater to **MSMEs, Startups, Entrepreneurs, Freelancers, and Students with Entrepreneurial aspirations**. The Centre will conduct **skill development workshops** across design-related domains, undertake **craft documentation initiatives**, and organise **Hackathons, Conferences, and Awareness programmes**. In addition, CoDE will offer **incubation and mentorship support**, along with facilitation services for **Business registration, Intellectual Property Rights (IPR) filing, and other related** requirements.

With the launch of the CoDE Studio, IIT Hyderabad and the Government of Telangana reaffirm their shared commitment to promoting **Design-led Innovation, Entrepreneurship, and Sustainable Industrial Development**. The initiative is expected to play a pivotal role in enhancing the competitiveness of MSMEs and Startups by embedding Design thinking into products, processes, and business models.

## About IIT Hyderabad:

IITH, established in 2008, has reached a respectable position in academics, research, technology development, and Start-ups in a short span of 17 years. In the National Institutional Ranking Framework (NIRF-2025), IITH is ranked 7$^{th}$ among Engineering institutes (crossing a first-generation IIT this year), and is ranked 6$^{th}$ in Innovation, while it has maintained its rank within the top 10 Engineering Institutes ever since NIRF was launched. IITH is ranked 664$^{th}$ and 270$^{th}$ in the QS World and Asian University Rankings 2026, respectively (among the top 10% of global institutions in citations per faculty). IITH secured 46 positions by 31 faculties in the Global Top 2% Scientists World list 2025 released by Stanford University (SU) in collaboration with

Elsevier across two categories. IITH has been striving for excellence with a motto of "Inventing & Innovating in Technology for Humanity (IITH)".

With 340+ full-time Faculty, 360 non-teaching Staff and 5,700+ Students (PG+PhD students accounting for about 60%), IITH has a strong research focus with 5260+ R&D Projects worth of Rs. 1650+ Cr (Rs. 335+ Cr funding in 2024-25, i.e. Rs. 1+ Cr per Faculty, one of the largest per capita funding among IITs), 12,890+ Publications, 2,48,580+ Citations, 154 h-index, 710+ Patents (249 Patents in 2025, making it 0.74 patents per faculty), and about 335+ Start-ups (that have generated 1100+ jobs with a revenue of Rs. 1500+ Cr).

---

Follow us on Instagram, LinkedIn, Twitter, Facebook, and YouTube for the latest updates. **To know more, please visit** *https://www.iith.ac.in/* **|| You can view all press releases/notes from IIT Hyderabad at: https://pr.iit**

**h.ac.in/press-release || Cell: 8331036099 | Email: pro@iith.ac.in**

## आईआईटी हैदराबाद में CoDE स्टूडियो का उद्घाटन – एमएसएमई और स्टार्टअप्स के लिए डिज़ाइन-आधारित नवाचार को बढ़ावा

### मुख्य बिंदु

- आईआईटी हैदराबाद में डिज़ाइन-आधारित नवाचार, कौशल विकास और उद्यमिता को समर्थन देने हेतु CoDE स्टूडियो का उद्घाटन।
- यह सुविधा एमएसएमई मंत्रालय और तेलंगाना सरकार के सहयोग से RAMP पहल के अंतर्गत स्थापित की गई।
- स्टूडियो एमएसएमई, स्टार्टअप्स, उद्यमियों, फ्रीलांसर्स और छात्रों को सेवाएं प्रदान करेगा तथा उद्योग-शैक्षणिक सहयोग को सुदृढ़ करेगा।

**हैदराबाद, 8 जनवरी 2026:** आईआईटी हैदराबाद के सेंटर ऑफ़ डिज़ाइन एक्सीलेंस (CoDE) ने एमएसएमई और स्टार्टअप्स के लिए डिज़ाइन-आधारित नवाचार को सशक्त बनाने के उद्देश्य से अत्याधुनिक डिज़ाइन सुविधा **CoDE स्टूडियो** का उद्घाटन किया। इस स्टूडियो का उद्घाटन श्री जयेश रंजन, आईएएस, विशेष मुख्य सचिव, तेलंगाना सरकार (खेल एवं युवा सेवा व उन्नयन, पर्यटन एवं संस्कृति) द्वारा किया गया। इस अवसर पर प्रो. बी. एस. मूर्ति, निदेशक, आईआईटी हैदराबाद तथा डॉ. प्रसाद एस. ओंकार, प्रधान अन्वेषक, CoDE एवं एसोसिएट प्रोफेसर, डिज़ाइन विभाग, आईआईटी हैदराबाद उपस्थित रहे।

सेंटर ऑफ़ डिज़ाइन एक्सीलेंस, आईआईटी हैदराबाद द्वारा संचालित CoDE स्टूडियो, CoDE के

संचालन केंद्र के साथ-साथ प्रशिक्षण और कौशल विकास केंद्र के रूप में कार्य करेगा। इस सुविधा की स्थापना भारत सरकार के एमएसएमई मंत्रालय और तेलंगाना सरकार के वित्तीय सहयोग से **राइज़िंग एंड एक्सेलरेटिंग एमएसएमई परफॉर्मेंस (RAMP)** कार्यक्रम के अंतर्गत की गई है।

डिज़ाइन सहयोग के एक व्यापक केंद्र के रूप में परिकल्पित CoDE स्टूडियो, एमएसएमई, स्टार्टअप्स, उद्यमियों, फ्रीलांसर्स और उद्यमी बनने की आकांक्षा रखने वाले छात्रों की आवश्यकताओं को पूरा करेगा। यह केंद्र डिज़ाइन से संबंधित विभिन्न क्षेत्रों में कौशल विकास कार्यशालाएं आयोजित करेगा, शिल्प प्रलेखन (क्राफ्ट डॉक्यूमेंटेशन) पहलें संचालित करेगा तथा हैकाथॉन, सम्मेलन और जागरूकता कार्यक्रम आयोजित करेगा। इसके अतिरिक्त, CoDE ऊष्मायन (इन्क्यूबेशन) और मेंटरशिप सहायता प्रदान करेगा, साथ ही व्यवसाय पंजीकरण, बौद्धिक संपदा अधिकार (IPR) फाइलिंग और अन्य संबंधित आवश्यकताओं के लिए परामर्श एवं सुविधा सेवाएं उपलब्ध कराएगा।

CoDE स्टूडियो के शुभारंभ के साथ, आईआईटी हैदराबाद और तेलंगाना सरकार ने डिज़ाइन-आधारित नवाचार, उद्यमिता और सतत औद्योगिक विकास को बढ़ावा देने की अपनी साझा प्रतिबद्धता को पुनः दोहराया है। यह पहल उत्पादों, प्रक्रियाओं और व्यवसाय मॉडलों में डिज़ाइन थिंकिंग को समाहित कर एमएसएमई और स्टार्टअप्स की प्रतिस्पर्धात्मक क्षमता को बढ़ाने में महत्वपूर्ण भूमिका निभाएगी।

## MSMEలు మరియు స్టార్టప్‌ల కోసం డిజైన్ ఆధారిత ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి IIT హైదరాబాద్‌లో CoDE స్టూడియో ప్రారంభించబడింది

**ప్రధానాంశాలు:**

- డిజైన్ ఆధారిత ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించేందుకు ఐఐటీ హైదరాబాద్‌లో CoDE స్టూడియో ప్రారంభం.
- ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ (Ministry of MSME) మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో, RAMP కార్యక్రమం కింద ఈ సదుపాయం ఏర్పాటు.
- ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు, వ్యాపారవేత్తలు, ఫ్రీలాన్సర్లు మరియు విద్యార్థులకు సేవలందిస్తూ, పరిశ్రమ–అకాడమియా సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్న స్టూడియో.

.

---

హైదరాబాద్, జనవరి 8, 2026**:** ఐఐటీ హైదరాబాద్‌లోని సెంటర్ ఆఫ్ డిజైన్ ఎక్సలెన్స్ (CoDE) ఆధ్వర్యంలో,

ఎంఎస్ఎంఈలు మరియు స్టార్టప్‌లలో డిజైన్ ఆధారిత ఆవిష్కరణలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో అత్యాధునిక డిజైన్ సదుపాయమైన **CoDE** స్టూడియోను ప్రారంభించారు. ఈ స్టూడియోను శనివారం (జనవరి 3, 2026) నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (క్రీడలు & యువజన సేవలు, యువజన అభివృద్ధి, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖలు) శ్రీ జయేశ్ రంజన్, ఐఏఎస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి, అలాగే **CoDE** ప్రధాన పరిశోధకుడు, ఐఐటీ హైదరాబాద్ డిజైన్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. ప్రసాద్ ఎస్. ఓంకార్ పాల్గొన్నారు.

ఐఐటీ హైదరాబాద్‌లోని సెంటర్ ఆఫ్ డిజైన్ ఎక్సలెన్స్ నిర్వహణలో పనిచేసే **CoDE** స్టూడియో, **CoDE** యొక్క కార్యాచరణ కేంద్రంగా మాత్రమే కాకుండా శిక్షణ మరియు నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా కూడా సేవలందించనుంది. ఈ సదుపాయాన్ని భారత ప్రభుత్వ ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో, రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ **(RAMP)** కార్యక్రమం కింద ఏర్పాటు చేశారు.

డిజైన్‌కు సమగ్ర మద్దతు అందించే కేంద్రంగా రూపుదిద్దుకున్న **CoDE** స్టూడియో, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు, వ్యాపారవేత్తలు, ఫ్రీలాన్సర్లు మరియు వ్యాపార ఆశయాలు కలిగిన విద్యార్థులకు సేవలందించనుంది. ఈ కేంద్రం డిజైన్‌కు సంబంధించిన వివిధ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి వర్క్‌షాప్‌లు నిర్వహించడంతో పాటు, హస్తకళల డాక్యుమెంటేషన్ కార్యక్రమాలు చేపట్టి, హ్యాకథాన్‌లు, సదస్సులు మరియు అవగాహన కార్యక్రమాలను నిర్వహించనుంది. అదనంగా, వ్యాపార ఇంక్యుబేషన్ మరియు మెంటార్‌షిప్ మద్దతుతో పాటు, వ్యాపార నమోదు, మేధోసంపత్తి హక్కులు (IPR) దాఖలు మరియు ఇతర అనుబంధ సేవలకు సౌకర్యం కల్పించనుంది.

**CoDE** స్టూడియో ప్రారంభంతో, డిజైన్ ఆధారిత ఆవిష్కరణలు, ఔద్యమిత్వం మరియు స్థిరమైన పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించాలనే తమ సంయుక్త కట్టుబాటును ఐఐటీ హైదరాబాద్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరింత స్పష్టం చేశాయి. ఉత్పత్తులు, ప్రక్రియలు మరియు వ్యాపార నమూనాల్లో డిజైన్ ఆలోచనలను సమన్వయం చేయడం ద్వారా, ఎంఎస్ఎంఈలు మరియు స్టార్టప్‌ల పోటీతత్వాన్ని పెంపొందించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించనుందని భావిస్తున్నారు.

<u>ఐఐటీ హైదరాబాద్ గురించి:</u>

2008లో స్థాపించబడిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ (IITH), కేవలం 17 సంవత్సరాల వ్యవధిలోనే అకడమిక్స్, పరిశోధన, సాంకేతిక అభివృద్ధి మరియు స్టార్టప్‌ల రంగాల్లో విశేషమైన ప్రగతిని సాధించి గౌరవనీయ స్థానం సంపాదించింది. జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (NIRF–2025)లో, ఐఐటీ హైదరాబాద్ ఇంజినీరింగ్ సంస్థల విభాగంలో 7వ స్థానాన్ని (ఈ ఏడాది ఒక ఫస్ట్-జనరేషన్ ఐఐటీని అధిగమిస్తూ) సాధించగా, ఇన్నోవేషన్ విభాగంలో 6వ స్థానాన్ని పొందింది. NIRF ప్రారంభమైనప్పటి నుంచి ఇంజినీరింగ్ విభాగంలో ఎప్పటికప్పుడు టాప్–10లో తన స్థానాన్ని నిలబెట్టుకుంటోంది.

QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026లో ఐఐటీ హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయిలో 664వ స్థానం, ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో 270వ స్థానం లభించాయి (ఫ్యాకల్టీకి గల సైటేషన్ల పరంగా ప్రపంచంలోని టాప్ 10% సంస్థలలో ఒకటిగా గుర్తింపు). స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ (SU) మరియు ఎల్సెవియర్ సంయుక్తంగా విడుదల చేసిన గ్లోబల్ టాప్ **2%** సైంటిస్ట్స్ వరల్డ్ లిస్ట్**–2025**లో, రెండు విభాగాల కింద ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన 31 మంది అధ్యాపకులు మొత్తం 46 స్థానాలు సాధించారు. “మానవ సంక్షేమానికి సాంకేతికతలో ఆవిష్కరణలు మరియు నవోత్తేజం” అనే నినాదంతో ఐఐటీ హైదరాబాద్ ఉత్తమత వైపు నిరంతరం కృషి చేస్తోంది.

ప్రస్తుతం ఐఐటీ హైదరాబాద్‌లో 340కిపైగా పూర్తి కాల అధ్యాపకులు, 360 మంది నాన్-టీచింగ్ సిబ్బంది మరియు 5,700కిపైగా విద్యార్థులు (వీరిలో సుమారు 60% పీజీ మరియు పీహెచ్‌డీ విద్యార్థులు) ఉన్నారు. బలమైన పరిశోధన దృష్టితో, రూ. 1,650 కోట్లకు మించిన విలువైన 5,260కిపైగా పరిశోధన & అభివృద్ధి ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి (2024–25లో మాత్రమే రూ. 335 కోట్లకు పైగా నిధులు — ప్రతి అధ్యాపకుడికి సగటున రూ. 1 కోటికి మించిన ఫండింగ్‌తో, ఐఐటీలలో అత్యధిక వ్యక్తి ప్రాతిపదిక నిధులలో ఒకటిగా నిలిచింది).

ఇకపోతే, 12,890కిపైగా పరిశోధనా ప్రచురణలు, 2,48,580కిపైగా సైటేషన్లు, 154 హెచ్-ఇండెక్స్, 710కిపైగా పేటెంట్లు (2025లో మాత్రమే 249 పేటెంట్లు — ప్రతి అధ్యాపకుడికి సగటున 0.74 పేటెంట్లు) సాధించింది. అదేవిధంగా, సుమారు 335కిపైగా స్టార్టప్‌లు ఏర్పడి, 1,100కిపైగా ఉద్యోగాలను సృష్టించి, రూ. 1,500 కోట్లకు మించిన ఆదాయాన్ని సాధించాయి.

---

తాజా సమాచారం కోసం మమ్మల్ని ఇన్‌స్టాగ్రామ్, లింక్డ్ఇన్, ట్విట్టర్, ఫేస్‌బుక్ మరియు యూట్యూబ్‌లో అనుసరించండి.
మరిన్ని వివరాల కోసం: www.iith.ac.in

ఐఐటీ హైదరాబాద్‌కు సంబంధించిన అన్ని ప్రెస్ విడుదలలు/నోట్స్ కోసం: **pr.iith.ac.in/press-release**
సంప్రదించండి: సెల్**:** 8331036099 | ఈమెయిల్**:** pro@iith.ac.in

**-----------------------------------------------------------------------------------------------------------------**